ఈనెల 11న మెగా జాబ్ మేళా

షాబాద్, మార్చి 10, ప్రభాతవార్త: చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషితో ఈనెల 11న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గ్రంథలయసంస్థ జిల్లాచైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ అయిన ఎంఎన్ సి, కొంగరకలన్, తుక్కుగూడ, ఇండస్ట్రీయల్ పార్క్, రంగారెడ్డి జిల్లా, హైద్రాబాద్‌లో పనిచేసేందుకు టెన్త్,ఇంటర్,డిగ్రీ,పాస్/ఫెయిల్ అయిన మహిళలకు అవకాశాలు కల్పించిందన్నారు. 18 సంవత్సరాల నిండిన మహిళలు ఉద్యోగాలకు అర్హులని తెలిపారు. ఉద్యోగానికి సెలెక్ట్ అయిన మహిళలకు నెలకు రూ.15000 జీతం, ఉచితంగా భోజనం, ఎ/సి బస్సు సౌకర్యం, పిఎఫ్, ఈఎస్ఐ, ఏ,బి,సి నైట్ షిఫ్ట్ అలవెన్స్ రూ.60 ఉంటాయని ఓ.టి. చేసినవారికి డబుల్ వేతనం ఇవ్వనున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పదవ తరగతి మార్క్ మెమో, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, పాస్‌పోర్టుసైజ్ ఫోటోలు (2)లతో చేవెళ్లలోని కెఎస్ఆర్‌గార్డెన్‌లో ఈనెల 11న 9గంటల నుండి రెండు గంటలలోపు హాజరుకావాలని తెలిపారు.

మహిళల తేజోమూర్తి సావిత్రీబాయి పూలే

షాబాద్, మార్చి 10, ప్రభాతవార్త: భారత తొలి ఉపాధ్యాయురాలు, తొలి సామాజిక విప్లవకారిణి, కులవ్యవస్థకుచరమగీతంపాడిన సావిత్రిబాయిపూలేను ప్రతిఒక్కరు ఆదర్శంగాతీసుకోవాలని గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో బాలికల ఉన్నతపాఠశాల ఆవరణలో చదువులతల్లి సావిత్రీబాయిపూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమెవిగ్రహానికి పూలమాలలువేసి ఘననివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ అధునిక భారత దేశచరిత్రలో కులవ్యవస్థను సమగ్రంగావిశ్లేషించి బడుగు,బలహీనవర్గాల ప్రజలకు పాఠాలుచెప్పిన తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అన్నారు. సావిత్రిబాయిపూలే జీవితచరిత్రను ఆందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు ఉన్నాయ్య అశోక్, సర్దార్‌నగర్ ఏఎంసి డైరెక్టర్ సంజీవరెడ్డి, నాయకులు రాహుల్‌గుప్త, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, ప్రభాకరరెడ్డి రాజాపాష, గౌరీశ్వర్, రాజువేందర్, అంజయ్య, రాంరెడ్డి, కిషోర్, సత్తయ్య మహేందర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానిని కలిసిన మల్కాజ్‌గిరి ఎంపి

ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

మేడ్చల్, మార్చి 10, ప్రభాతవార్త:
ప్రధానమంత్రి నరేంద్రమోడీని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీ వెళ్లిన ఎంపి తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ప్రధానమంత్రి నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా సోమవారం ఢిల్లీకి వెళ్లిన ఈటల రాజేందర్ అక్కడ ఆయనకు ఏర్పాటుచేసిన ఆధికారిక నివాసంలో కుటుంబసమేతంగా గృహప్రవేశం చేసి అనంతరం పార్లమెంట్ స్పీకర్ ఓంబిర్లాతో పాటు ప్రధానమంత్రిని కూడా కలిశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షపదవి రేసులో ఉన్న ఈటల రాజేందర్ తనప్రయత్నాలు ముమ్మరంచేస్తూ ముఖ్యులను కలుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈకార్యక్రమంలో ఎంపి వెంట ఆయన సతీమణి జమున తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వసతులతో అందుబాటులోకి వివాహవేదికలు
-ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నూతన గార్డెన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:
మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వసతులతో ఏర్పాటు చేస్తున్న వివాహ వేదికలు అందుబాటులోకి వస్తున్నాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ గ్రామంలో అథర్వ డెవలపర్స్ నూతనంగా ఏర్పాటుచేసిన సిరిని కార్పొరేట్ గార్డెన్‌ను మాజీ ఎంపిపి చెక్కల ఎల్లయ్యముదిరాజ్‌తో కలిసి ప్రకాష్‌గౌడ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలకు ఆధునికహక్కులతో సకలసౌకర్యాలతో వివాహవేదికలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకొని శుభకార్యాలని సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. అథర్వ యాజమాన్యసభ్యులు సర్వోత్తమ్ కులకర్ణి, సుబ్బారావు, వినోద్ ఇంజమూరి శ్రీనివాస్, మాధవశర్మ, రానా తదితరులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, చెక్కల ఎల్లయ్యతో పాటు మండల ప్రముఖులు మహేందర్‌రెడ్డి, కొడిగంటి చంద్రారెడ్డి, దూడల వెంకటేష్‌గౌడ్, దేవులపల్లి సత్యనారాయణగౌడ్, చెక్కల చంద్రశేఖర్, అనగొనే శ్రీకాంత్‌గౌడ్, పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, జగదీష్‌ముదిరాజ్, కేదార్‌నాథ్, మల్లేష్‌యాదవ్, జిల్లా శ్రీనివాస్, బుద్ధం కపిల్, శ్రీశైలం యాదవ్, ఉదయ్‌గౌడ్, బుద్ధం మహేందర్‌యాదవ్, గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

పరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం
-ఎమ్మెల్యే టిఆర్ఆర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, మార్చి 10, ప్రభాతవార్త:
పరిగి పట్టణకేంద్రంలోని ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ కమిటీ సభ్యుల ద్వారానే ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ జరిగేటట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం పరిగి స్టేడియం గ్రౌండ్‌లో నియోజకవర్గస్థాయి ఇందిరమ్మ కమిటీల సభ్యుల మీటింగ్ నిర్వహిస్తున్నట్టు అలాగే ఈసమావేశానికి కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ హాజరవుతున్నారని తెలిపారు. పరిగిలో నెంబర్.1 స్కూలు ఆవరణలో ఉదయం 10 గంటలనుండి మహిళాఉద్యోగాలకు జాబ్‌మేళా ఉంటుంది. అదేవిధంగా పరిగి నుండి వికారాబాద్ రోడ్డుకు నాలుగు లైన్ల రహదారి, పరిగి నుండి షాద్‌నగర్ రోడ్డుకు నాలుగు లైన్ల రహదారికి శంకుస్థాపన కార్యక్రమం గడిసింగాపూర్ నుండి రంగారెడ్డిపల్లివరకు డబల్‌రోడ్డు గురించి శంకుస్థాపన పరిగి కొత్తకుంటచెరువు పునరుద్ధరణ పనులు ప్రారంభ శంకుస్థాపన పరిగి కృష్ణ రైల్వే లైన్ గురించి త్వరలో పనులు ప్రారంభం కాబడుతుంది అని తెలిపారు. వేసవికాలంలో త్రాగునీటి సమస్యరాకుండా అధికారులతో ప్రణాళిక తయారుచేస్తున్నాం అని సమావేశంలో తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, వైస్‌చైర్మన్ అయూబ్, బ్లాక్ అధ్యక్షులు భరత్‌కుమార్, సీనియర్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, రవి, ప్యాక్స్ డైరెక్టర్లు, పలు డిపార్ట్మెంట్‌ల అధికారులు, జాబ్‌ఫేర్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బిటి రోడ్డు వేయాలని ఎమ్మెల్యేను కోరిన చౌడపూర్ కాంగ్రెస్ నాయకులు



బిటి సమస్యను ఎమ్మెల్యేకు వివరిస్తున్న చౌడపూర్ కాంగ్రెస్ నేతలు

పరిగి, మార్చి 10, ప్రభాతవార్త:
పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డిని ఆయన నివాసంలో చౌడాపూర్‌మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, చౌడాపూర్‌నుండి లాల్‌పహాడ్‌వరకు డబుల్ బిటి రోడ్డును మంజూరుచేయాలని ఎమ్మెల్యేను కోరారు..మండలంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వివరించారు.. మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్, సీనియర్ నాయకులు మాసయ్య, రాము, ఆంజనేయులు, రామచంద్రి, మణికంఠ ఎమ్మెల్యేను కలిశారు.

పుట్ట గొడుగుల్లా అక్రమ నిర్మాణాలు

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందుతున్నా పట్టించుకోని కమిషనర్, టిపిఓ, సంబంధిత అధికారులు

అనుమతి లేకుండానే జి ప్లస్ కంటే అదనపు భవంతి నిర్మించిన దృశ్యం

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:
పోచారం మున్సిపల్‌లో పుట్ట గొడుగుల్లా అక్రమ నిర్మాణాలువెలుస్తున్నా సంబధితమున్సిపల్ అధికారులు అందినకాడికి దండుకుని కళ్లుండీ చూడనట్టు, చెవులుండీ విననట్టు వ్యవహరిస్తున్నారు. పోచారం పురపాలకసంఘంలో పాలకవర్గం పదవీ కాలం ముగిసిపోవడంతో అధికారుల ఇష్టారాజ్యంగా అక్రమనిర్మాణాలు వారి కనుసన్నల్లోనే సాగుతున్నాయి. పోచారంమున్సిపల్ ఏర్పాటు అయ్యే నాటికి నాలుగు గ్రామ పంచాయతీలు పోచారం, నారపల్లి, యంనంపేట్, ఇస్మాయిల్ ఖాన్‌గూడ గ్రామాలతో కలిసి మున్సిపల్ ఏర్పాటు చేశారు. ఐదేళ్లకాలంపాటు పాలకవర్గం పాలన సాగించగా 18వార్డులుగా విభజించి పాలనచేశారు. ఇటీవల కొత్తగా ఐదు గ్రామపంచాయతీలు వెంకటాపూర్, చౌదరిగూడ, కొర్రెముల, కాచవానిసింగారం, ప్రతాపసింగారంగ్రామాలను పోచారంమున్సిపల్‌లో కలుపడంతో రెవెన్యూ మరింతగా పెరిగింది. 18వార్డులతోపాటు కొత్తగాకలిసిన గ్రామాల్లోసైతం విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. మున్సిపల్ పరిధిలో తీసుకున్న అనుమతులు ఒక్కటైతే నిర్మాణాలు సాగించేది మరొక్కటిగా ఉంటున్నాయి. నిర్మాణాలు చేసుకోవడానికి అనుమతులు తీసుకోకుంటే తెలివిగా చట్టంలోని లొసుగులను ఆసరాచేసుకుని నిర్మాణదారులు మొదటగా తమస్థలంలో రేకుల షెడ్డు వేయాలి. తదుపరి ఇంటినెంబరు తీసుకోవాలి. తదుపరి కొంతకాలానికి భవంతులు నిర్మిస్తున్నారు. ఖాళీస్థలంలో రేకులషెడ్డుకు ఎటువంటి అనుమతి అవసరలేదన్నట్లు మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారు. అక్రమనిర్మాణాలు చేపడితేనే తమకు అక్రమసంపాదన వస్తుందని విచ్చలవిడిగా అక్రమనిర్మాణాలు సాగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదు. మున్సిపల్ పరిధిలో పట్టాభూముల్లో నిర్మాణాలు సాగినా పట్టించుకోని అధికారులు ప్రభుత్వభూముల్లో సైతం అక్రమనిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నా మున్సిపల్ కమిషనర్‌గాని, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గాని పట్టించుకోవడం లేదు. అక్రమ నిర్మాణాలపై ఆరా తీసిన అధికారులు ఫోన్‌లిఫ్ట్ చేయరు. వారు వచ్చే సమయం, పోయే సమయం అంటూ లేదు. సంబంధిత అధికారిని కలువాల్సి ఉండి ఆఫీస్‌కు వెళితే వారు తమ సీట్లలో ఉండరు ఎదో పని ఉండి బైటికి వెళ్లారని తోటి సిబ్బంది చెబుతారు. పోచారం మున్సిపల్‌లో వార్డుకు రెండు మూడు చోట్ల అక్రమనిర్మాణాలు జరుగుతున్నాయి. నూతనంగా మున్సిపల్‌లో విలీనం అయిన గ్రామాల్లో సైతం అక్రమనిర్మాణాలు మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. ఇటీవల కాంగ్రెస్, సిపిఐనాయకులు పోచారంమున్సిపల్‌లో వెలుస్తున్న అక్రమనిర్మాణాలపై జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదులు చేశారు. అక్రమనిర్మాణాలకు వత్తాసుపలుకుతున్నారని ఎక్కడెక్కడ అక్రమనిర్మాణాలు జరుగుతున్నవో సర్వేనెంబర్లు, విస్తీర్ణంలతో కూడిన ఫిర్యాదులు కలెక్టర్‌కు అందజేసినా మున్సిపల్ అధికారుల్లో ఎలాంటి చలనం లేదు. పోచారం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లేదారిలో ఖాళీ స్థలంలో సదరు ప్లాటు యాజమాని రాత్రికి రాత్రే రేకుల షెడ్డుతో కూడిన షాపింగ్ షెట్టర్లు నిర్మాణం చేశారు. ఈవిషయమై సదరు నిర్మాణదారుడిని ప్రశ్నించగా మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా నియమించుకున్న సిబ్బందికి మామూళ్లు ఇచ్చామని బహిరంగంగా చెబుతున్నారు. ఈవిషయమై టిపిఓకి ఫోన్‌చేసినా ఫోన్ మెసేజ్‌పెట్టినా స్పందించలేదు. యంనంపేట్‌లోసైతం పలుచోట్ల అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. మున్సిపల్‌లోని 18వార్డులతోపాటు ఇటీవల కొత్తగా విలీనమైన గ్రామాల్లో అక్రమకట్టడాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నా మున్సిపల్ అధికారుల యాక్షన్ లేదు. ఇవే కాకుండా బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాల్లో సైతం ఎలాంటి అనుమతులు లేకుండానే బ్లాస్టింగ్ చేయడం, మట్టి తవ్వకాలు చేపట్టడం, చెరువులు, వాగుల్లోకి మట్టితో నింపి అక్రమాలకు పాల్పడినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. మున్సిపల్ పరిధిలోని ఎర్రమల్లెవాగులోకి రియల్ వ్యాపారి ఒకరు మట్టిరాళ్లవేసినా అధికారులు ఎలాంటిచర్యలు చేపట్టలేదు. మున్సిపల్ పరిధిలోని కొన్ని చోట్ల ఎలాంటి అనుమతులు లేకుండా సెల్లార్‌లు తీసి మట్టిని తరలిస్తున్నా అధికారుల చర్యలు లేవు. అధికారులు మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తే మున్సిపల్‌కు ఆదాయంవచ్చే అవకాశమున్నా అధికారులు అందినకాడికి దండుకోవడంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడుతోంది. ఇకనైనా పోచారంమున్సిపల్‌లో జరుగుతున్న అక్రమనిర్మాణాలు, నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని ఆయా పార్టీల నాయకులు, పౌరసమాజం కోరుతున్నారు.

ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలి
-జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త:
ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మేడ్చల్‌జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లావ్యాప్తంగా ప్రజల నుంచి 55దరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులు అందినట్లు వివరించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను శాఖలవారీగా అధికారులు పరిశీలించి ఫరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకొరకే కలెక్టరేట్‌లో ప్రజవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున వెంటనే ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్‌డిఓ సాంబశివరావు, వివిధశాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యను పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌కి వినతి
-రైలుగేటు సమస్యపై విన్నపం

అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మహిపాల్‌రెడ్డి

ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన పనులు త్వరగా పూర్తి చేసి రైల్వేగేటుసమస్యను పరిష్కరించాలని కోరుతూ ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి మేడ్చల్‌జిల్లా అదనపుకలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం హైదరాబాద్ బల్కంపేట్‌లోని రోడ్లు, భవనాలశాఖ కార్యాలయంలో ఎస్ఈ వెంకటేశ్వరరావును కలిసి వంతెన పూర్తిచేయాలని వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టర్‌కు పెండింగ్ బిల్లులు మంజూరు చేయడం లేదని అంటున్నారని అవసరమైన నిధులు విడుదలచేసి వంతెనను త్వరగా పూర్తి చేసి గేటుసమస్యను తీర్చాలని కోరారు. రైల్వేగేటుతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వంతెన పనులు దశాబ్దానికి పైగా నత్తనడకన సాగుతున్నాయని, కోర్టు కేసుల కారణంగా రోడ్డు వెడల్పు చేయకపోవడంతో బస్సులు రాలేని పరిస్థితి నెలకొందని తెలిపసారు. నిధులు ఆలస్యం అయినా కాంట్రాక్టర్ పనులను సకాలంలో పూర్తి చేయాలనే నిబంధన ఉందని ప్రభుత్వం నిధులు విడుదలచేసి ఆర్ఓబిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మహిపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనతోపాటు నాయకులు కట్ట మధుసూధన్‌రెడ్డి, అనిల్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ముగిసిన ఎల్లకొండ బ్రహ్మోత్సవాలు

అంరంగవైభవంగా సాగిన రథోత్సవం పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

పూజలు చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట, మార్చి 10, ప్రభాతవార్త:
మండల పరిధితోని తెలంగాణ శ్రీశైలంగా ఖ్యాతి గాంచిన ఎల్లకొండ శివాలయం బ్రహ్మోత్సవాలు గత వారం రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం స్వామివారి కళ్యాణం కన్నుల పండగా సాగింది. అశేష భక్తజనసంద్రంగా ఈ వేడుక దేదీప్యమానంగా వేదపండితులు నిర్వహించారు. సోమవారం రథమహోత్సవం తెల్లవారుఝామున హనుమాన్ మందిరం నుండి బయలుదేరి భక్తసందోహం మధ్యశివనామ స్మరణతో ఊరేగుతూ అంగరంగవైభవంగా సాగింది. అడుగడుగునా భక్తులు రథానికి జలాభిషేకం చూస్తూ పురవీధుల గుండా రథయాత్ర సాగింది. ఈయాత్రలో చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు పాల్గొని పూజలు చేశారు. సకల సౌకర్యాలను ఆలయ ధర్మకర్తల మండల అధ్యక్షుడు పట్లోళ్ళ భరత్‌రెడ్డి స్వీయ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. గండ జ్యోతిని పట్లోళ్ళ దేవేందర్‌రెడ్డి సమర్పించారు. అదేవిధంగా గత 13సంవత్సరాలుగా ఆయనతోపాటు సత్యనారాయణ గౌడ్, కౌకుంట్లకృష్ణారెడ్డిలు ఉత్సవాల్లో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ళ కార్తిక్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శాంతకుమార్, రఘుయాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు, బిజె నాయకుడు మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, మండలనాయకులు చంద్రకాంత్, శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, గాలయ్య, తదితరులు, కాగ్రెస్ నాయకులు కొంగల్‌యాదవ్ తదితరులు, గ్రామానికిచెందిన మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రకాశ్, నాయకులు గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరేట్ ముందు రైతుల ఆత్మహత్యాయత్నం
-రైతులను అడ్డుకున్న ఆదిభట్ల పోలీసులు

ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న రైతులను అడ్డుకున్న పోలీసులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిది, హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:
మహేశ్వరం నియోజకవర్గం కొంగర రావిరాల(కొంగర కుర్జా) గ్రామానికి చెందిన రైతులు సర్వేనెంబర్ 13గల రైతుల పట్టాభూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఇటీవల ప్రభుత్వం సర్వేప్రకారం 13నెంబర్ మీదుగా 300ఫీట్ల రోడ్డువేయుటకు ప్రభుత్వం సర్వే చేసిన రైతులకు ఎలాంటి హామీలు ఇవ్వకుండా, అనుమతిలేకుండా మావ్యవసాయభూమిలో ఉన్న వరి, కూరగాయల పొలంలోకి వచ్చి రోడ్డుకి సంబంధించి పనులు చేస్తున్నారు. మేము పోయి అడిగితే మమ్మల్ని మా పొలంలో నుండి బయటకు గెంటేశారు. మాపంటపొలాలకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా భూమి లాక్కుంటున్నారు. ఆవేదనతో రైతులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎదుట పెట్రోల్ బాటిల్‌లో ఆత్మహత్యయత్నం చేశారు. పోలీసులు వచ్చి అడ్డుకున్నారు. మాకు న్యాయం జరిగేవరకు పోరాటంచేస్తామని లేకపోతే రైతులందరం ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

అన్నోజిగూడ ఓయో హోటల్‌లో పేకాట ఆడుతుండగా పోలీసుల దాడి

8మంది అరెస్టు, 27,600 రూపాయల నగదు 7 సెల్‌ఫోన్లు, 3 ప్లేకార్డు బాక్సులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:
పేకాట స్థావరంపై పోలీసులు దాడిజరిపి 8మందిని అరెస్టుచేసి వారి వద్ద నుండి 27 వేల 600 రూపాయల నగదుతోపాటు 7 సెల్‌ఫోన్‌లు, 3 బాక్సుల ప్లేయింగ్‌కార్డు స్వాధీనం చేసుకున్న సంఘటన పోచారం ఐటి కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోచారం ఐటి కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ నవ్య గ్రాండ్ ఓయో హోటల్‌లో ఈ సంఘటన జరిగింది. సంఘటన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ టౌన్‌కు చెందిన ఏడుగురు పేకాట ఆటగాళ్ల బృందం సభ్యులు అన్నోజిగూడలోని నవ్య గ్రాండ్ ఓయో హోటల్‌లోని గదిలో పేకాట ఆడుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పేకాట రాయుళ్ల నుండి 27 వేల 600 రూపాయల నగదు, 7 సెల్‌ఫోన్‌లను, మూడు పేకాట సెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడిన వారిలో ఘట్‌కేసర్ బ్రూక్ బాండ్ కాలనీకి చెందిన మహ్మద్ అబ్బాస్‌అలీ, బుగ్గానగర్‌కు చెందిన గుండు సురేశ్, టి.కిషన్, మామిండ్ల వెంకటేశ్, గుండ్ల సిద్దార్థ, ఎం.సంతోష్, ఎం.మాధవ్‌తోపాటు పేకాట ఆర్గనైజర్ గోపిలను అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటి కారిడార్ పోలీసులు తెలిపారు.

ఫంక్షన్‌హాలు నిర్మాణానికి వైఎస్ఆర్ కాంక్రీట్

ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:
సామాజిక ఉన్నతికి మౌలిక సదుపాయాల కల్పనలో వైఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఫంక్షన్‌హాలుకు వైఎస్ఆర్ ట్రస్ ట్వారా సిమెంట్ కాంక్రీట్‌ను ఆయన అందించారు. కొబ్బరికాయ కొట్టి కాంక్రీట్ సరఫరాను ప్రారంభించారు. సేవా కార్యక్రమాల నిర్వహణలో వైఎస్ఆర్ ట్రస్టు సహకార ం ఉంటుందని ఆయన తెలిపారు. అంబేద్కర్ యువజనసంఘంకు తమ తోడ్పాటును ఉంటుందని సమాజశ్రేయస్సు కోసం చేసే పనులను ప్రోత్సహించాలని సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పవన్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు సురేశ్, జిల్లా బిజెవైఎం కార్యదర్శి నరేందర్‌రెడ్డి, నాయకులు కిషోర్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రఘునాథశర్మ కు రాయప్రోలు -వంశీ జాతీయ జీవన సాఫల్య పురస్కారం ప్రధానం

చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త: వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య రానాప్రోలు సుబ్బారావు 136 వ జయంతి సందర్భంగా మహాపాద్యాయ, ఆంధ్ర భాష భూషణ్ ప్రాచార్య శలాక రఘునాథ శర్మ కు రాయప్రోలు-వంశీ జాతీయ జీవన సాఫల్య పురస్కారం2025 ప్రధానం చేయబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజ వివరించారు. వంశీ సంస్థల అధినేత, కళా బ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నిర్వహణలో 13 న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేదిక్ రీసర్చ్ అండ్ పబ్లికేషన్స్ జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమీ డైరెక్టర్, మహామహో పాద్యాయ డాక్టర్ ఎస్ వి.రంగరామానుజ చార్యులు హాజరై పురస్కారాన్ని ప్రధానం చేస్తారని, సభకు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షత వహిస్తారని, కార్యక్రమంలో గాయకుడు గంటి రామకృష్ణ తదితరులు పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా గాయకుడు వై ఎస్ రామకృష్ణ నిర్వహణలో భక్తిగీతాలాపన ఉంటుందని అన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్న చిన్నారులు

చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సోమవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. యూరో నర్చర్ స్కూల్ (పద్మారావునగర్) ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగాయి. అతిథులుగా స్కూల్ కరస్పాండెంట్ థామస్, ప్రిన్సిపాల్ ఎస్తెర్ విద్యావతి, అధ్యాపకులు మణి, సరిత, లక్ష్మీ, ఇమ్రానా, సంధ్య, గ్లోరీ, టీనా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన వివిధ నృత్యాంశాలు అందరిన అలరించాయి.

పేదలకు తక్షణమే పిసిలు అందజేయాలి : కొంతం దీపిక

రైల్ నిలయం అంబేద్కర్ నగర్ నిరుపేదలకు పిసీలు అందజేయాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త: మోండా డివిజన్ రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో ఏండ్ల తరబడి నివాసం ఉంటున్న అర్హులైన నిరుపేదలకు పొజిషన్ సర్టిఫికెట్‌లు (పిసీ)లు అందజేయాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక సోమవారం మారేడ్‌పల్లి తహశీల్దార్ బీమయ్య గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా బస్తీలో చిన్న చిన్న గుడారాలు వేసుకొని సావాసం చేస్తున్న పేదల ఇండ్లపై ఎంక్వైరీ జరిపి సకాలంలో పిసీలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు చిన్న వీరయ్య, రౌతు రాజయ్య, ఎస్.బాలనర్సింహ్మ, బి. నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

బొట్టుశ్రీనన్న సేవలు మరువలేనివి
-టిఎన్‌జిఓ కేంద్ర సంఘం

నివాళులర్పిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

గన్‌ఫౌండ్రి,మార్చి 10ప్రభాతవార్త: టిఎన్‌జిఓ కేంద్ర సంఘం రాష్ట్ర కోశాధికారి రామినేని శ్రీనివాసరావు మరణం తీరని లోటని టిఎన్‌జిఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ,అసోసియేట్ రాష్ట్రఅధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు,రంగారెడ్డిజిల్లా అధ్యక్షులు లక్ష్మన్,ముత్యాల సత్య నారాయణగౌడ్,టిఎన్‌జిఓ గజిటెడ్‌ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం.బి. కృష్ణాయాదవ్‌లు అన్నారు.బొట్టుశ్రీనన్న పార్థివదేహంపై పుష్పగుచ్చాలు ఉంచినివాళ్లు అర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవితమంతా తెలంగాణ ఉద్యమ అకాంక్షలతో కొనసాగిందన్నారు.వారు లేని ఉద్యమాన్ని ఉహించుకోలేమన్నారు.ఉద్యోగుల హక్కుల సాధన ఉద్యమాలతో పాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు.ఆకాల మరణం తీరన లోటన్నారు.వారి కటుంబసభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.తెలంగాణ ఆశయసాధన కోసం కృషి చేసిన శ్రీనన్నను ఉద్యోగులలోకాకుండా తెలంగాణ ప్రజలల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.ఈకార్యక్రమంలో వివిధ జిల్లాలనుంచి అధ్యక్షులు, కార్యదర్శులు,యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎంప్లాయిస్ యూనియన్ నేత శంకర్ మృతి

చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:
భాగ్యనగర్ మున్సిపల్ జిహెచ్‌ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కే శంకర్ గుండెపోటుతో గత రాత్రి మరణించారు. గత కొన్ని దశాబ్దాలుగా యూనియన్ అధ్యక్షుడిగా శంకర్ వ్యవహరించి కార్మిక సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేశారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న కార్మిక సంఘాల నాయకులు ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గుండెపోటుతో మరణించిన కె.శంకర్ కార్మిక నేతగా విశేషంగా సేవలందించారని భాగ్యనగర్ మున్సిపల్ జిహెచ్‌ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ సంఘటన కార్యదర్శి, భారతీయ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ శంకర్ పేర్కొన్నారు.

బైక్ స్కిడ్ అయి వ్యక్తి మృతి..

పేట్ బషీరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :
బైక్ స్కిడ్ అయ్యి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏడబ్ల్యూఎల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తూ, అక్కడే ఉంటున్న ప్రబిత డోలెయ్ (28) మార్చ్ 2వ తేదీ సాయంత్రం తాను ఉండే కంపెనీ నుండి మల్లన్న కాలనీలో ఉన్న తన స్నేహితుడిని కలవడానికి వెళ్ళాడు. తిరిగి అదే రోజు రాత్రి సుమారు 9:30గంటల సమయంలో తన స్నేహితుడి బైక్ తీసుకొని వెళ్తుండగా మార్గం మధ్యలో సాయి గీత ఆశ్రమం దగ్గర బైక్ స్కిడ్ అవ్వడంతో తలకు గాయం కాగా, వెల్‌నెస్ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 9:50 గంటలకు మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంప్రదాయ సాహిత్య ప్రతిభా మూర్తి మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి : దామోదర్‌గుప్త

చిక్కడపల్లి మార్చి 10 ప్రభాతవార్త:
తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా అచ్చ తెలుగు సాహిత్యంలో పేరెన్నికగన్న కవులలో ప్రముఖుడు మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్తా అన్నారు. సంప్రదాయ సాహిత్య ప్రతిభా మూర్తి అయన అని పేర్కొన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమ పరంపర లో భాగంగా సాహిత్య వేత్త మధునా పంతులు సత్యనారాయణ శాస్త్రి సంస్మరణ సభ త్యాగరాయ గాన సభలోని గుండవరపు హనుమంతరావు కళావేదికలో గానసభ అధ్యక్షుడు కళా విఎస్ జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన కొల్లేటి దామోదర్ గుప్తా మాట్లాడుతూ ఆధునిక సంప్రదాయ పద్య కవులలో ప్రతిభ, వ్యుత్పన్నత, అభ్యాసం, సమపాళ్లలో సముపార్జించిన మహాకవి మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రి అని అన్నారు.

ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్తా

ఆయన రచించిన ఆంధ్ర పురాణం కావ్యంలో విశ్వనాథ వారి కవితా ధార, కరుణశ్రీ వంటి కవుల శైలి లాలిత్యం ద్యోతకం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త తంగిరాల చక్రవర్తి, గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర్ రావు, గాయని గరిమెళ్ళ సీత పాల్గొన్నారు.

భారతీయ సనాతన ధర్మంలో మాతృమూర్తికి స్థానం ఎంతో గొప్పది

చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:
భారతీయ సనాతన ధర్మంలో మాతృమూర్తి తర్తాతే మిగతా వారికి స్థానం ఉంటుందని దక్షిణమధ్యరైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ అన్నారు. జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'నవరత్న మహిళా పురస్కారాల' ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఫౌండేషన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వివి.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా సి.రామకృష్ణ హాజరై ఈ పురస్కారాలను బెజవాడ భువనేశ్వరి(సంగీతం), శైలజామిత్ర (సాహిత్యం), పాలపర్తి సంధ్యారాణి(సాంస్కృతికరంగం), పింగళి చంద్రిక(బోధనారంగం), గిరిజ రేవల్లి(మీడియా), సుధామయి(వ్యాఖ్యానం), మృదుల కడియాల(టీవీనటి), అర్చన గుత్తి(నృత్యం), ఎం.లలితారాజ్(రంగస్థలనటి)లకు పురస్కారాలను అందించారు. యువకళావాహిని అధినేత లంక లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీరామరాజు, కళాపోషకులు వడ్లకొండ వెంకటరావు, పొటిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు నిర్మలా ప్రభాకర్, ప్రముఖ వీణా విద్వాంసురాలు రామరాజు లక్ష్మీశ్రీనివాస్, జెజె హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఎల్.జయంతి రెడ్డి, లఘుచిత్ర నిర్మాత జమలాపురం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అభినయం, అర్చన నృత్యనికేతన్ డైరెక్టర్, నృత్యగురువు అర్చన గుత్తి శిష్యబృందం నిర్వహణలో కూచిపూడి నృత్యం, బేబి శేషబట్టార ఆరోహి శరణ్య కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుంది.

నవరత్న పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యలు- వాటి పరిష్కారంపై సమావేశం

కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త: సికింద్రాబద్ రైల్వే స్టేషన్ మోండా మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం సికింద్రాబాద్ జిహెచ్‌ఎంసి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి వేణుగోపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు, టౌన్‌ప్లానింగ్ డిసిపి సుష్మిత, యూసిడి అధికారిని నీరజ, యాదయ్య, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలతో సమావేశమైయ్యారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ఫుట్‌పాత్‌లపై వెలసిన చిరు వ్యాపారుల దుకాణాలను ఆపరేషన్ రూప్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల జిహెచ్ ఎంసి, టౌన్‌ప్లానింగ్, పోలీస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఫుట్‌పాత్‌లపై వెలిసిన దుకాణాలను తొలగించడం జరిగింది. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా తమ వ్యాపార కార్యకలాపాలు జరుపుకుంటామని చిరు వ్యాపారులు సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరిక్రిష్ణలతో పాటు పోలీస్,ట్రాఫిక్, జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారుల దుకాణాలు, తొలగించాలా లేదా వెనక్కి జరుపుకొని వ్యాపారం చేపట్టుకోవాలా అనే అంశంపై చరించారు.

ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యల పరిష్కారంపై వివిధ విభాగాల అధికారులతో సమావేశమైన కార్పోరేటర్ కొంతం దీపిక

వేములవాడ రాజరాజేశ్వరిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

-గౌడ సంఘం నేతలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు
-వేములవాడలో శ్రీ రాజేశ్వర గౌడ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

అత్తాపూర్ మార్చి10,ప్రభాతవార్త :
ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని నియోజకవర్గం గౌడ సంఘం నేతలతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకున్నారు.ఈ మేరకు వేద పండితుల ఆశీస్సులతో తీర్థ ప్రసాదాలను స్వీకరించి, వేద మంత్రోచ్చారణ మధ్య పవిత్రమైన అనుభూతిని పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం వేములవాడలో శ్రీ రాజేశ్వర గౌడ చారిటబుల్ ట్రస్ట్‌ను గౌడ సంఘాల నేతలతో కలిసి మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ ,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌లు ప్రారంభించారు. అనంతరం చారిటబుల్ ట్రస్ట్‌లో హోమం పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ దాస్ గౌడ్,మహేందర్ గౌడ్,సాగర్ గౌడ్,గౌడ సంఘం నేతలు సుధాకర్ గౌడ్,కరుణాకర్ గౌడ్ ,చిరంజీవి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యామ్ బాబా నిషాన్ శోభా యాత్ర

హైదరాబాద్ మార్చి10,ప్రభాతవార్త :
శ్రీ శ్యామ్ బాబా నిషాన్ శోభా యాత్రా" ఎంతో ఘనంగా నిర్వహించారు.గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం, "శ్రీ శ్యామ్ మిత్ర మండల్ అత్తాపూర్" ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ శోభ యాత్రాలో వందలాది సంఖ్యలో మహిళలు, పురుషులు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరారు. సోమవారం అత్తాపూర్ నుంచి ప్రారంభమైన ఈ శోభా యాత్రా బహాదుర్‌పూర, పురానా పుల్, జుమేరాత్ బాజార్, బెగమ్ బాజార్, నుంచి కాచిగూడా శ్యామ్ బాబా ఆలయం వరకు వెళ్ళింది.మార్గ మధ్యంలో అనేక స్వచ్ఛంద సంస్థలు శోభా యాత్రాకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విశ్వ వ్యాప్తంగా అందరు శాంతి యుతంగా ఉండాలని, మానవు లందరూ కలిసి మెలిసి ఉండాలని ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం ఈ శోభా యాత్రా నిర్వహిస్తారని నిర్వాహ కులు తెలిపారు.

కారు బైకు ఢీ
- ఇద్దరికి తీవ్ర గాయాలు

పరిగి మార్చ్ 10 ప్రభాతవార్త :
వికారాబాద్ జిల్లా , పరిగి మండలం తొండపల్లి శివారులో టిఎస్ 34 హెచ్ 1629 హోండా షైన్ బైకు పై, తొండపల్లి నుండి శివశంకర్, రాము అనే ఇద్దరు వ్యక్తులు లాల్ పహాడ్ గ్రామం వైపు వెళుతుండగా తొండపల్లి శివారులో ఎదురుగా వస్తున్న స్విఫ్ట్ డిజైర్ టిఎస్ 12 ఈ యు 9036 నంబర్ గల కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుతూ బైకు ని ఢీ కొనడంతో బైకు మీద ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర రక్త గాయాలు అవ్వగా , చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు... సంఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఫిర్యాదు రాలేదని, వచ్చిన అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్తామని పోలిసులు తెలిపారు

మిలియన్ మార్చ్ జరిగి నేటికి 14 సంవత్సరాలు గడిచిన సందర్భంగా అమర వీరులకు శ్రద్ధంజలి ఘటిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ

మార్షల్ ఆర్ట్స్‌ను పాఠశాల స్థాయిలో తప్పని సరి చేయాలి
-సినీ నటుడు సుమన్

తార్నాక, మార్చి 10 ప్రభాతవార్త : మార్షల్ ఆర్ట్స్ పాఠశాల, కళాశాల స్థాయిలో వారంలో మూడు రోజుపాటు ఓ క్లాస్(30 నిమిషాలు) నేర్పించేలా తప్పని సరి చేయాలనీ సినీ హీరో సుమన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తార్నాకలో ఆదివారం సాయంత్రం బ్రూస్లీ షాటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 15వ వార్షికోత్సవ వేడుకలు, మెగా బెల్ట్ అవార్డింగ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ డైరెక్టర్ ఎన్. శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హీరో సుమన్, పోలీసు అధికారులు డిఎస్పి లకావత్ దేవలాల్ నాయక్, జైళ్ల శాఖ సూపరెండెంట్ శివకుమార్ గౌడ్ తదితరులు హాజరై పలువురికి బెల్టులు, సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ తోనే నేను జీవితంలో సినిమా రంగంలో రాణించానని గుర్తు చేశారు.మార్షల్ ఆర్ట్స్‌ను ప్రమోషన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను 11 సంవత్సరాల నుంచి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్న తన అనుభవాలను వివరించారు. కరాటేతో మెంటల్ ఆండ్ ఫిజికల్ ఫిట్నెస్, సెల్ఫ్ డిఫెన్స్‌తో పాటు ధైర్యం, క్యారెక్టర్ నిర్మాణం చేసుకోవచ్చునన్నారు. విద్యతో పాటు క్యారెక్టర్ ఉంటేనే ఉన్నతమైన స్థానాలకు ఎదుగుతామన్నారు. కరాటే మాస్టర్ ఎండకు, చలికి, వర్షానికి భయపడకూడదన్నారు. అవతలి నుంచి నలుగు వ్యక్తులు కొడితే తట్టుకునే శక్తి రావాలి అదే మార్షల్ ఆర్ట్స్, కరాటే ప్రత్యేక అన్నారు. సెక్యూలర్ ఆర్ట్ గేమ్ మార్షల్ ఆర్ట్ అన్నారు. కష్టపడి పెంచిన తమ తల్లిదండ్రుల పేరును చెడగొట్టే డ్రగ్స్ కు దూరంగా ఉండాలనీ యువతకు సూచించారు. ఈ సందర్భంగా ప్రముఖ సోషల్ వర్కర్, ఆర్. ఆర్ బిల్డర్ శ్రీనివాస్ (వాసు)ను నటుడు సుమన్ ఘనంగా తస్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ పీఈటీ నరేష్, డా. సుశీల్ పలువురు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న సినీ హీరో సుమన్

దేవాలయాల అర్చకులకు జీతాలు పెంచాలని మంత్రికి వినతి

రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేస్తున్న చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్

చార్మినార్,మార్చి 10 ప్రభాతవార్త :
చాంద్రాయణగుట్ట నియోజకవర్గం పరిధిలో దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధీనంలో పలు దేవాలయాలలో పని చేస్తున్న అర్చకులకు జీతాలు చెంచాలని,జీతాలు లేని అర్చకులకు జీతాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి చాంద్రాణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్ వినతి పత్రం అందజేశారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో పని చేస్తున్న అర్చకులకు ప్రభుత్వం అంద జేస్తున్న జీతాలు పెంచాలని,అదే విధంగా దేవాదాయ,ధర్మదాయ శాఖ ఆధీనంలో ఉన్న పలు దేవాలయాల అర్చకులకు జీతాలు లేవని వారికి జీతాలు ఇవ్వాలని బోయ నరేష్ మంత్రి కొండా సురేఖకు అంద జేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ విషయమై మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించారని బోయ నరేష్ తెలిపారు. పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చదువుకున్న పాఠశాలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి

అత్తాపూర్ మార్చి10,ప్రభాతవార్త : చదువుకున్న పాఠశాలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తినిస్తుందని రాష్ట్ర బిజెపి నాయకుడు బొక్క బాల్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం అత్తాపూర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పూర్వ విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు సహకారంతో ఏర్పాటు చేసిన మంచి నీళ్ళ బోరును మండల విద్యాధికారి శంకర్ రాథోడ్,పెద్దలు శ్రీనివాస్‌రెడ్డి,తదితరులతో కలిసి బొక్క బాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లా పరిషత్ హై స్కూల్ పదో తరగతి వరకు చదువుకున్నానని ఈరోజు స్కూల్ అభివృద్ధికి నా వంతు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందరూ ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ పాఠశాలలో చదవిన ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్‌ను ఇచ్చిందని కావును పూర్వ విద్యార్థులు మరుగుదొడ్లు, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాల కోసం తోచిన సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి,జీవిత రెడ్డి కొమురయ్య ,ఎంఈఓ శంకర్ రాథోడ్, ప్రిన్సిపల్ శ్రీలత పి ఆర్ టి యు రాజేంద్రనగర్ మండల్ తాలూకా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, ఉపాధ్యాయులు సాయి, ప్రసాద్ రావు ,రజియా బేగం ,జ్యోతి , రోజారాణి టి డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

అత్తాపూర్ మార్చి10,ప్రభాతవార్త :
రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025ఆధ్వర్యంలో సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సావిత్రిభాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సావిత్రిభాయిపూలే చిత్రపటానికి జై భీమ్ జై రామ్ జయంతుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, టిడిపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళలపై అణచివేతలు, వివక్షతకు వ్యతిరేకంగా వారి హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం అని ఆమె చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కోరని బాలరాజు,కోరని శ్యామ్,పచ్చ నర్సింగ్ రావు,పచ్చ శ్రీనివాస్,సత్యనారాయణ, రాజు ముదిరాజ్,కృష్ణమా చారి, పంబాలరాజు,మంగలారం శ్రీనివాస్,గొడుగు సంజీవ, యాదమ్మ యాదవ్,దుంబాల జాన్సీ,ఎడ్లకాడి చంద్ర శేఖర్, బి.ఆర్.సుమన్,నాగులపల్లి వెంకటేష్,కవ్వగూడెం గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్ అధికారులతో డిసి సమీక్ష

అత్తాపూర్ మార్చి10,ప్రభాతవార్త :
కొర్టు కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరం అయ్యే విధంగా అధికారులు పని చేయాలని డిసి రవి కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగంతో డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కోర్డు కేసుల్లో కౌంటర్లు,కోర్టు ఉత్తర్వులు త్వరగా అమలు చేయాలని ఎల్ఆర్ఎస్ ఫైల్ క్లియరెన్స్‌లను ప్రాధాన్యత ఇచ్చి క్లియర్ చేయాలని అన్నారు.ఫైల్స్ క్లియరెన్స్‌ల పురోగతిపై ప్రతి వారం సమీక్ష జరుగుతుందని సూచించారు.ప్రతి అధికారి తమ పనులను బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసిస్టెంట్ సిటి ప్లాన్ శ్రీధర్, ఎన్ఎసి ఇంజనీర్లు,టాన్ ప్లానింగ్ సిబ్బంది,పాల్గొన్నారు.

ప్రజావాణికి మూడు ఫిర్యాదులు

ప్రజావాణి సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తున్నామని డిసి రవి కుమార్ పేర్కొన్నారు.సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో పలువురి నుండి డిసి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజావాణికి మూడు ఫిర్యాదు అందియని వాటి పరిష్కరానికి సంబంధిత అధికారులకు సూచించడం జర

ఘనంగా రామలింగేశ్వర స్వామి జాతర

కనుల పండుగగా స్వామి వారి రథోత్సవం

మేడ్చల్, మార్చి 10, ప్రభాతవార్తః మేడ్చల్ పట్టణంలోని శ్రీ దాక్షాయిని సమేత రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. జాతర సందర్భంగా తెల్లవారు జామున స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. పుర ప్రముఖులు పార్టీల నాయకులు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి రథోత్సవ ఊరేగింపులో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కళ్యానోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వామి వారి జాతరకు మేడ్చల్ పట్టణంలో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేయడంతో ఆలయం భక్తులతో సందడిగా మారింది. ఉదయం నుండే భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీసుకున్నారు. జాతరకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ వంశ ధర్మకర్త రాధాకృష్ణ మూర్తి ఏర్పాట్లు చేశారు. జాతరకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మణికంఠ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, సత్యనారాయణ, రాఘవేందర్ గౌడ్, చాప రాజు, కొడె మహేష్, ప్రకాష్‌రెడ్డి, బిపిటి రాజు, స్వామి,

రామలింగేశ్వర స్వామి జాతరలో అన్నదాన కార్యక్రమం

మేడ్చల్, మార్చి 10, ప్రభాతవార్త ః మేడ్చల్ పట్టణంలో సోమవారం రామలింగ్వేర స్వామి జాతరను కనులపండుగ నిర్వహించారు. ఈ జాతరకు మేడ్చల్ నుండే కాకుండా పరిసర గ్రామాలు, సమీప మండలాల నుండి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ ప్రాంగణంలో నీటి వసతి కల్పించారు. అదే విదంగా భక్తులకు మేడ్చల్ మాజీ కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో, రియల్ ఎస్టేట్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో జాతరలో వేర్వేరుగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, బిఆర్ఎస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ ఇద్దరు కలిసి ఒకేసారి భక్తులకు భోజనాన్ని వడ్డించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ ముదిరాజ్, విజయ్, నవీన్, బిపిటి రాజు, శంకర్, మనీష్, నాయుడు, రవీందర్ గౌడ్‌ను పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఘట్‌కేసర్‌రూరల్,మార్చి10, ప్రభాతవార్త: పోచారంమున్సిపల్ యంనంపేట్ రెండో వార్డులో సిసిరోడ్డు, డ్రైనేజీని అక్రమించి నిర్మాణపనులు చేస్తున్నారని గతంలో రెండు మార్లు ఫిర్యాదులు చేసినా కమిషనర్ పట్టీంచుకోవడం లేదని జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో గ్రామస్తులు సోమవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ రెండో వార్డులో పి. బస్వయ్య,ఆయన కుమారులు వేణు, విజయ్‌కుమార్‌లు రోడ్డును అక్రమించి నిర్మాణాలు చేపట్టారని అదే గ్రామానికి చెందిన పి. మధుసూదన్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదే విషయమై గతంలో రెండుమార్లుఫిర్యాదు చేసినా మున్సిపల్ కమిషనర్ పట్టీంచుకోకపోవడంతో నిర్మాణదారులు తమ ఇష్టానుసారంగా రోడ్డును అక్రమించారని తెలిపారు. కాలనీలో రోడ్లను అక్రమించి నిర్మాణం చేపట్టడంతో కాలనీలోకి కనీసం అంబులెన్స్ వాహనం రాని పరిస్థితి నెలకొందని ఈ విషయమై మున్సిపల్ కమిషనర్‌చర్యలుతీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలనికోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పోలగోని మధుసూదన్ గౌడ్ తెలిపారు.

టీమిండియాకు.. అభినందనలు తెలిపిన సదర్ శ్రీను

నందిగామ మార్చి 10 ప్రభాతవార్త : ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ 2025 విజేతగా నిలిచిన టీమిండియా కు నందిగామ సదరు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్ యాదవ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దుబాయ్ వేదికగా ఉత్కంఠ భరితంగా జరిగిన ఐసిసి ఛాంపియన్స్ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా న్యూజిలాండ్ పై ఘన విజయం సాధించడం పట్ల ఆయన ఆనన్దద వ్యక్తం చేశారు .

ఇంకెన్నాళ్లు ఈ కాలుష్యం?

నందిగామమార్చి10, ప్రభాతవార్త :కాలుష్యకారక పరిశ్రమను తరలించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నందిగామ మండలం సిడితాండ గ్రామపంచాయతీ పరిధిలోని తాటి గడ్డ తండా గిరిజనులు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ ఫిర్యాదు చేశారు. పరిశ్రమ వదిలే జల, వాయు కాలుష్యంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న పట్టించుకునే నాధులే కరువయ్యారని వారు పంచాయతీ కార్యదర్శులు ముందు గోడువెలబోసుకున్నారు. ఫిర్యాదు చేసిన వారిలో గణేష్ నాయక్, ఆనంద్ నాయక్, పరుశురాం, తులసి, గోవింద్, హనుమంత్,జటావత్ శ్రీను నాయక్ఉన్నారు.

సిర్గాపూర్‌లో ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్

సిర్గాపూర్, మార్చి 10, ప్రభాతవార్త:

మండలకేంద్రంలో సోమవారం పాఠశాలలో పిల్లల నమోదుకై ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలోని ఫీడింగ్ పాఠశాలల నుంచి 5, 7వ తరగతుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు పై చదువులు చదుకునేందుకు పాఠశాలలో చేరులా ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. జడ్పీహెచ్ఎస్ పరిధిలోని ఫీడింగ్ పాఠశాలల నుంచి 25 మంది విద్యార్థులు పై చదువులు చదువుకునేందుకు జడ్పీహెచ్ఎస్‌లో చేరాల్సి ఉంటుందని, . కార్యక్రమంలో 100 మంది విద్యార్థులతో పాటు యుపిఎస్ సుల్తానాబాద్, బొక్కస్‌గవ్, సిర్గాపూర్, పిఎస్ సిర్గాపూర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు లక్ష్మణ్, నర్సింగ్, ఎల్ భిక్యానాయక్, బోయిని నర్సింలు, అర్షాద్‌అలీ, శ్రీజ, అరుంద జ్యోతి, నిహారిక, నిర్మల, లక్ష్మి, శశాంక్, సంతోష్ కుమార్, శ్రీరాం, నాగభూషణం, రాంచందరర్, గురునాథ్, వరప్రకాశ్, మధుకర్‌రెడ్డి, సచిన్, మహేందర్, పద్మావతి పాల్గొన్నారు.

నేడు కంగ్టికి కేదార్‌నాథ్ ఆలయ పూజారి రాక

కంగ్టి, మార్చి 10, ప్రభాతవార్త: కేదార్‌నాథ్ ఆలయ ప్రధాన పూజారి శివలింగస్వామి ఈ నెల 11న కంగ్టికి రానున్నట్లు శ్రీబసవ మల్లన్న ఆలయ అర్చకులు పేర్కొన్నారు. శ్రీ బసవ మల్లన్న ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి ఆధ్వర్యంలో శ్రీ మల్లన్నస్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించకుని పునీతుల కావాలని సూచించారు.

ఘనంగా వీరభద్రస్వామి దేవాలయ పునఃనిర్మాణ మహోత్సవం

విగ్రహాల ప్రతిష్టాపన

కొడంగల్,మార్చి 10,ప్రభాతవార్త:మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామ సమీపంలో అతి పురాతన శ్రీర్యాలపేట వీరభద్ర స్వామివారి దేవాలయ పున:నిర్మాణ ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు.గత మూడు రోజులుగా వీరభద్రస్వామివారు,నంది, నాగదేవత, ధ్వజస్థంభం,శిఖర కలశం ప్రతిష్టాపన ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండపారాధన,దేవీహోమం,విగ్రహాలకుజలాధివాసం,దాన్యాధివాసం, రుద్రహోమం కార్యక్రమాలనుఘనంగానిర్వహించారు.సోమవారంరోజు వీరభద్ర స్వామి,నాగదేవత,ధ్వజస్థంభం, శిఖరాకలశప్రతిష్టాపన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, వీరశైవసమాజం నియోజకవర్గఅధ్యక్షుడు కోపురు విజయవర్ధన్,వీరశైవ సమాజంసభ్యులు,భక్తులు

ప్రతిష్టాపనకు ముందు వీరభద్రస్వామివారికి పూజలు

అధికసంఖ్యలోపాల్గొనిస్వామివారిని దర్శించుకున్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ

పాపన్నపేట, మార్చి 10, ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మ, నల్గొండ, వరంగల్ జిల్లాల నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేసి విజయం అందుకున్న ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి సోమవారం ఏడుపాయల వనదుర్గా భవానిమాత ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి చేరు కున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు.అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఎమ్మెల్సీ వెంట పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి ఉన్నారు.

12న టేక్మాల్ సొసైటీ మహాజన సమావేశం

టేక్మాల్, మార్చి 10 ప్రభాతవార్త : ఈనెల 12వ తేదీన టేక్మాల్ సహ కార సంఘ సమావేశం నిర్వహించినట్లు సొసైటీ ఇంచార్జ్ సీఈవో సాయిలు తెలిపారు. బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం టేక్మాల్ మహాజన ఉదయం 11 గంటలకు టేక్మాల్ సంఘం యొక్క గొల్లగూడెం గోదాంలో కూచన్‌పల్లి యశ్వంత్‌రెడ్డి చైర్మన్ అధ్యక్షుల వారి అధ్యక్షతన మహాజన సభ సమావేశం నిర్వహించినట్లు సీఈఓ తెలిపారు. ఈ సమా వేశంలో డిసిఓ ఇచ్చిన ఎంక్వైరీ రిపోర్టు గురించి చర్చించుట, అధ్యక్షుల వారి అనుమతితో సాధారణ అంశముల గురించి చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. సొసైటీ పాలకవర్గ సభ్యులతో పాటు రైతులు సకాలంలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయస్థానం తీర్పుపై హర్షం

టేక్మాల్, మార్చి 10 ప్రభాతవార్త: నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018లో కుల ఉన్మాదంతో ప్రణయ్‌ని హత్య చేసిన నిందితులకు న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు పట్ల 'సామాజిక హక్కుల సంఘం' (సాహసం) హర్షం వ్యక్తం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ముప్పారం ప్రకాశం అన్నారు. సోమ వారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ అనాగరిక సమాజంలో నాగరికతను కాపాడుతూ అసాంఘిక కార్యక్రమాలను అదుపు చేయడం కోసం ఈ దేశ ప్రతిష్టను ప్రజలను కాపాడడం కోసం ఏర్పాటుచేసిన న్యాయవ్యవస్థ ఇలాంటి తీర్పులను వచ్చినప్పుడు ప్రజలు సుఖశాంతులతో ప్రశాంతంగా బతుకుతారని న్యాయవ్యవస్థ బ్రతికున్నంత కాలం అసాంఘిక కార్యక్ర మాలు చేసే శక్తులకు ఇలాంటి తీర్పులు హెచ్చరికగా ఉంటాయని కులం పేరుతో మతం పేరుతో అల్లకల్లోలం జరుగుతుంటే న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోదని ఈ తీర్పు వల్ల మరోసారి రుజువైందని ప్రకాశం అన్నారు.

10 విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

పాపన్నపేట, మార్చి 10, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయుడు యాదయ్య విద్యాసామాగ్రి (పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు, కంపాక్స్ బాక్స్)లను అందచేశారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకుని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు మహేశ్వర్, వెంకటేశం,రమేష్, మోహన్‌రావు, వేణుగోపాల్‌రెడ్డి, నర్సింలు, రియాజ్, కృష్ణ కాంత్, రవికాంత్, విశ్వనాథ్, పద్మ, ఇందిరా, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చౌటకూరు, మార్చి 10, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామా లకు చెందిన లబ్దిదారులకు సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరత్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. 51 మందికి కళ్యాణలక్ష్మి, 3గ్గురికి షాదీ ముబారక్ చెక్కులను (54లక్షల 06వేల 264 రూపాయల విలువైన) అందచేశారు. కార్యక్రమంలో జోగిపేట ఏంఎసి చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, కలాలి ఈశ్వర్‌గౌడ్, రామాగౌడ్, వెండికోలు రాములు, చిన్నరోళ్లపాటి రాజశేఖర్, చక్రియాల ఆలయ కమిటి కమిటి చైర్మన్ భానూరి లక్ష్మయ్య, కైసర్ రఘునాయక్,మల్లికార్జున్‌గౌడ్,సుదనయ్య రామస్వామి, సుధాకర్, మహేందర్‌రెడ్డి, గొల్ల మహేష్,శివకుమార్, వసంత్‌గౌ పాల్గొన్నారు.

భక్త మార్కండేశ్వర ఆలయంలో భక్తుల పూజలు

నారాయణఖేడ్, మార్చి 10, ప్రభాతవార్త: పట్టణ పరిధిలోని వెంకటా పూర్ చౌరస్తాలో కొత్తగా ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు పూర్తయిన ఆలయంలో సోమవారం భక్తులు చంద్రమౌళిశ్వ రుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి అభిషేకం, మహా మంగళహారతి, సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు నేత్ర పర్వంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి బంధు వులు, భక్తులు పాల్గొన్నారు. పూజలకు చేరుకున్న భక్తులకు సామల బశేట్టి చంద్రకళ ఆధ్వర్యంలో మహాప్రసాద వితరణ నిర్వహించారు.

మోర్గి చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

నాగల్‌గిద్ద, మార్చి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోన మోర్గి చౌరస్తాలో సోమవారం బిఆర్ఎస్ యువ నాయకులు మహారెడ్డి రోషన్‌రెడిన చలి వేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సూర్య ప్రకాష్‌రెడ్డి, ఓంకార్‌రెడ్డి, శ్రీధర్‌పాటిల్, మారుతి, శరణప్ప పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

అల్లాదుర్గం, మార్చి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆయా గ్రామా లకు చెందిన లబ్దిదారులకు సోమవారం కళ్యాణలక్ష్మి చెక్కులను కాంగ్రెస్ నాయ కులు, తమసీల్దార్ మల్లయ్యలు పంపిణి చేశారు. ఆయా గ్రామాలకు చెందిన 26 మందికి చెక్కులు పంపిణి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, నాయకులు సుభాష్‌రావు, సురేష్ గుప్త, బాలకిషన్, శ్రీశైలం, బేతయ్య, పోచయ్య, వెంకట్ పాల్గొన్నారు.

పోతులబోగుడలో బిటి రోడ్డు ప్రారంభం

వట్‌పల్లి, మార్చి 10, ప్రభాతవార్త: మండల ఫరిధిలోని పోతులబోగుడ గ్రామంలో పెద్దపూర్ నుంచి పోతులబోగుడ వరకు బీటీ రోడ్డు సోమవారం ప్రారంభిచారు. అల్లాదుర్గ్ మెటల్‌కుంట రోడ్డు నుండి పోతులబోగుడ నుండి పెద్దాపూర్ వరకు 5కి.మీ రోడ్డు పనిని వట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రమేష్ జోషి ప్రారంభించారు. యంపిపి విఠల్, గ్రామ పార్టీ అధ్యక్షులుసుధాకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్‌రావు పాటిల్, మాజీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి,వట్‌పల్లి మార్కెట్‌కమిట వైస్ చైర్మెన్ ఈశ్వరవ య్య, ముఖ్య నాయకులు వినయ్ గౌడ్, మల్లికార్జున్ పాటిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హబీబుద్దీన్, కుతుబ్ మియా, పెద్దన్న, మార్కెట్ డైరెక్టర్ దిగంబర్ రావు, మెదుకుంద గ్రామ అధ్యక్షులు కచూర్‌రావు, సంగన్న, నర్సింహాగౌడ్, యువజననాయకులునాగరాజు, మజర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

-యువజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పాండు

ఝరాసంగం, మార్చి 10, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా హామి చేసిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి యువజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని పాండు విమర్శించారు. సోమవారం పార్టీ కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ రైతు భరోసా, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, పించన్లు, రేషన్‌కార్డులు, సబ్సిడీ విత్తనాలు, యువతకు ఉద్యోగ కల్పనలు అమలు చేయడంలో ప్రభుత్వ పూర్తిగా విఫలయం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం సఖ్యతగా లేక రావాల్సిన నిధులను సాధించుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయితీ పాలక వర్గం లేక కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాక గ్రామాల్లో పరిపాలన అస్థవ్యస్తంగా మారిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు కోట వెంకటేశం, నాయకులు హరీష్‌పాటిల్, గోరఖ్నాథ్, రాజు, రమేష్, సంతు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పాదయాత్ర పల్లకి సేవ

మనూర్, మార్చి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పాదయాత్ర పల్లకి సేవను ప్రారంభించారు. బెల్లాపూర్ నుంచి మనూర్‌కు పాదయాత్రపల్లకి సేవ చేరుకుంది. పాదయాత్ర పల్లకి సేవకు గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఆహ్వా నం పలికి పల్లకిని దర్శించుకున్నారు. గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఝరాసంగం మండలం బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు డాక్టర్ సిద్దయ్యస్వామి, గ్రామస్థులు, పాదయాత్రీకులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

అల్లాదుర్గం, మార్చి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆయా గ్రామా లకు చెందిన లబ్దిదారులకు సోమవారం కళ్యాణలక్ష్మి చెక్కులను కాంగ్రెస్ నాయ కులు, తమసీల్దార్ మల్లయ్యలు పంపిణి చేశారు. ఆయా గ్రామాలకు చెందిన 26 మందికి చెక్కులు పంపిణి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, నాయకులు సుభాష్‌రావు, సురేష్ గుప్త, బాలకిషన్, శ్రీశైలం, బేతయ్య, పోచయ్య, వెంకట్ ు పాల్గొన్నారు.

పోతులబోగుడలో బిటి రోడ్డు ప్రారంభం

వట్‌పల్లి, మార్చి 10, ప్రభాతవార్త: మండల ఫరిధిలోని పోతులబోగుడ గ్రామంలో పెద్దపూర్ నుంచి పోతులబోగుడ వరకు బీటీ రోడ్డు సోమవారం ప్రారంభిచారు. అల్లాదుర్గ్ మెటల్‌కుంట రోడ్డు నుండి పోతులబోగుడ నుండి పెద్దాపూర్ వరకు 5 కి.మీ రోడ్డు పనిని వట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రమేష్ జోషి ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాల నుండిసరైన రోడ్డు లేకపోవడంతో ఈ గ్రామాలకు వెళ్లె వాహనదారులకు ఇబ్బందిగా ఉండేది. ఈ బీటీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి విఠల్, గ్రామ పార్టీ అధ్యక్షులు సుధాకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్‌రావు పాటిల్, మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వట్‌పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఈశ్వరయ్య, ముఖ్య నాయకులు వినయ్ గౌడ్, మల్లికార్జున్ పాటిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హబీబుద్దీన్, కుతుబ్ మియా, పెద్దన్న, మార్కెట్ డైరెక్టర్ దిగంబర్ రావు, మెదుకుంద గ్రామ అధ్యక్షులు కచూర్ రావు, సంగన్న, నర్సింహగౌడ్, యువజననాయకులు నాగరాజు, మజర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, మార్చి 10, ప్రభాతవార్త:

హైద్రాబాద్‌లోని హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ నూర్జహాన్ బేగంను మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎంపిటిసి సభ్యులు ముజామిల్, ప్రసాద్, షరీఫ్ తదితరులు ఉన్నారు.

జడ్పీహెచ్ఎస్‌లో ఆత్మీయ సమ్మేళనం

మనూర్, మార్చి 10, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-11 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాడుఒకచోట చదువుకున్న విద్యార్థులుఒకచోటచేరుకుని నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ రోజులను కులాసాగా గడిపారు. నాడు విద్యాబుద్దలు చెప్పిన ఉపాధ్యాయులను సమ్మేళన కార్యమ్రానికి ఆహ్వానించి శాలువా పూలమాలలతో సత్కరించి జ్ఞాపికనలుఅందచేసిఆశీర్వచనాలుఅందుకున్నారు. ఉపాధ్యాయులు అంజిరెడ్డి, నర్సప్ప, సాయిబాబా,మహేష్, మారుతి, ఈశ్వర్ ,భగవందాస్ సింగ్, కిషన్‌రావు, దిల్దార్, విద్యార్థులు మైపాల్‌రెడ్డి, బసిరెడ్డి, బాగారెడ్డి, శ్రీను, దశరథ్, వైద్యనాథ్, బస్వరాజ, సంగారెడ్డి, ప్రవీణ్ కుమార్,అనిల్‌రెడ్డి,అర్జున్,నరసింహారెడ్డి,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అంజిరెడ్డికి సన్మానం

రామచంద్రాపురం, మార్చి 10, ప్రభాతవార్త: పట్టభద్రులు ఎమ్మెల్సీగా విజయం సాధించిన సి.అంజిరెడ్డిని సోమవారం శ్రీబాలాజీ ఫౌండేషన్ చైర్మన్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బలరాం మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోబిజెపి నాయకులుసంతోష్,యాదగిరి, గోపాల్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

అద్దంకి దయాకర్ పేరున ప్రత్యేక ప్రార్థనలు

సంగారెడ్డి బ్యూరో, మార్చి 10 ప్రభాతవార్త: కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఖరారు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఏఐసీసీ, సీఎం రేవంత్‌రెడ్డిలకు అద్దంకి అభిమాని హన్మ కొండ దయాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రధాన పాత్రపోషిస్తూ తఎంతో ఉన్నత స్థాయికి పెంచారని అన్నారు. మెదక్‌కే థ్రడ్ల్‌చర్చి లో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేయించినారు. అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం అంటే ఆయన త్యాగానికి, నిబద్ధతకు ఇచ్చే గౌరవం అని హన్మకొండ దయాసాగర్ కొనియాడారు.

అవినీతికి పాల్పడుతున్న కార్యదర్శిని నిలదీసిన గ్రామస్థులు

పుల్‌కల్, మార్చి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని సింగూర్ పంచాయతీ కార్యదర్శి అవి నీతికి అలవాటుపడ్డారంటూ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ కార్యదర్శిని గ్రామంలోని నడి బజారు లో సోమవారం నిలదీశారు.

సోమవారం ఎంపిడిఓకు పంచాయితీ కార్యదర్శిని మార్చాలని డిమాండ్‌చేస్తూ సింగూర్ గ్రామస్థులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ కొత్త ఇల్లు నిర్మించుకునేందుకు, మరణ దృవీకరణ పత్రాలు అందచేసేందుకు భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని గ్రామస్థులు మండిపడ్డారు. గ్రామంలో పారి శుధ్యపనులు నిర్వహించకుండా అక్రమంగా చేతులు తడుపుకోవడమే పనిగా పెట్టుకున్నారని గ్రామస్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇంటి పన్నులు కడితేనే వీధి దీపాలు వెలుగుతాయని, దృవపత్రాలు అడిగితే 5వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నాడని ఆదార్ కార్డులో పేరు మార్పునకు 3 వేలు డిమాండ్ చేస్తున్నాడని మండిపడ్డారు.

జిల్లా కలెక్టర్ స్పందించి అవినీతికి పాల్పడుతూ గ్రామాభివృద్ధిని విస్మరిస్తున్న పంచాయితీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలని సూచించారు. కలెక్టర్ వెంటనే స్పందించకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

మురుగు నీటిని అరికట్టాలని వినతి

ఘట్‌కేసర్, మార్చి10,ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాలయంలో పారుతున్న మురికి నీటితో విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని యూత్

మైసమ్మగూడలో మల్లన్న జాతర

-పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, మార్చి 10, ప్రభాతవార్త:

గుండ్లపోచంపల్లి మున్సిపల్‌పరిధిలోని మైసమ్మగూడగ్రామంలో మల్లికార్జున స్వామి కళ్యాణమహోత్సవాన్ని సోమవారం ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి కళ్యాణం, అగ్నిగుండాలు, ఒగ్గుకథలు, ప్రత్యేకపూజలు జరిపారు. కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్‌మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ పెంటయ్య, శామీర్‌పేట మాజీ ఎంపిపి అనితాలాలయ్య, నాయకులు, యాదవులు తదితరులు పాల్గొన్నారు.

రేపు చేవెళ్లలో మెగా జాబ్‌మేళా

-సద్వినియోగం చేసుకోవాలి: టిపిసిసి సభ్యులు శాబాద్ దర్శన్

మొయినాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:

చేవెళ్ల నియోజకవర్గంలో మెగా జాబ్‌మేళా రాష్ట్రప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనతో రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగులకు ఒక చక్కటి అవకాశం ఇస్తూ, రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉంటుందని, టిపిసిసి రాష్ట్రసభ్యులు శాబాదన దర్శన్ అన్నారు, సోమవారం ఆయన మెయినాబాద్ మండలకేంద్రంలో పత్రికాసమావేశాన్ని నిర్వహించారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చారని, పోద్దున లేస్తే, బిజెపి, బిఆర్ఎస్, పార్టీలు పనిగట్టుకొని గుర్తింపులేని సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వంపై విషం చిమ్ముతూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రభుత్వం అమలుచేసిన పథకాలు, ఇంకారాలేవని దుష్ప్రచారం చేస్తున్నవారు, మీ ఇంట్లో, గ్యాస్ సబ్సిడి, ఉచ్చితవిద్యుత్, రైతు రుణమాఫి, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అనుభవిస్తున్నారా లేదా ఒక్కసారి మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలన్నారు, ప్రజా ప్రభుత్వంలో నిరుద్యోగులు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని, రాష్ట్రప్రభుత్వం నియోజకవర్గం స్థాయిలో పదోవ తరగతి పాస్, ఇంటర్, డిగ్రి పాస్, లేదా ఫైల్ అయినవారు, చేవెళ్ల నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులకు అండగా ఉండేందుకు, వారికి జీవనోపాధి కల్పించుటకు ఈజాబ్‌మేళాను నిర్వహిస్తున్నారని తెలిపారు, చేవెళ్ల హెడ్‌క్వార్టర్‌లోని కె.జి.ఆర్.కార్డెన్ వికారాబాద్ రోడ్‌లో తేది మార్చి 3, 2025 ఉదయం 9గంటలకు ప్రారంభమౌతుందన్నారు, మధ్యాహ్నం 2గంటలవరకు ఉంటుందని, మధ్యాహ్నం భోజనం ఏర్పాటుచేస్తామని, ప్రముఖ ఎం.ఎన్.సీ కంపెనీలు కొంగర్‌కలాన్, తుక్కుగూడ, ఇండస్ట్రీయల్‌పార్క్ రంగారెడ్డిజిల్లా హైద్రాబాద్‌లో పనిచేయడానికి, 18 సంవత్సరాలు పైబడినవారు, అర్హులని తెలిపారు. నెలజీతం 15వేల వరకు ఉంటుందని, 26 రోజులు పనిచేసిన వారికి అటెండెన్స్ బోనస్ ఉంటుందని, సదుపాయాలు, భోజనం ఎసీ బస్ సౌకర్యం ఉంటుందని, వాటితోపాటు పి.ఎఫ్, ఈఎస్ఐ, రోజుకు మూడు షిఫ్టులు కల్పించి, రాత్రి పనివేలలకు అదనంగా 60 రూపాయలు జోడించి ఇస్తారని తెలియజేశారు, చేవెళ్ల నియోజకవర్గంలో ఉన్న ప్రతి నిరుద్యోగ యువత ఇంతమంచి సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు, మొయినాబాద్ మండలంలో ఉన్న నిరుద్యోగులు కూడ హజరుకావాలని కోరారు, నిరుద్యోగులు వారి జాబ్‌మేళాకు వచ్చేటప్పుడు వారి ఉతీర్ణత సాధించిన మార్క్స్‌షీట్‌తోపాటు ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు 2 వారివెంట తెచ్చుకోవాలని అన్నారు, రాష్ట్ర ప్రజాప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రత్యేకంగా నిరుద్యోగులపై ప్రత్యేకదృష్టి సారించి, ఈచక్కటి అవకాశాన్ని కల్పించారని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన్ మందాడి చెంద్రారెడ్డి, గంగపూరం మహేందర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా ఫిషర్‌సంఘం అధ్యక్షులు, చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షులు నిర్దుల విఘ్నేష్‌రెడ్డి, మాజి ఉపసర్పంచ్ రాజేష్‌గౌడ్, బాబు, రాజుగౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దంపతులు

పరిగి, మార్చి 10, ప్రభాతవార్త:

వికారాబాద్ జిల్లా, పరిగిపట్టణం బాలాజీనగర్‌లోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానం 38వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా, కనుల పండువగా నిర్వహించారు. రెండవరోజు శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఉత్సవాలలో పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్‌జిల్లా డిసిసి అధ్యక్షులు టి. రామ్మోహన్‌రెడ్డి, ఉమారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో చండీహోమాన్ని నిర్వహించారు. రెండవరోజు ఆలయంలో విశిష్టపూజలు నిర్వహించారు. హోమాలు, లక్షతులసి అర్చనలు, శ్రీచండీహోమం, సాముహిక కుంకుమార్చన వంటి విశిష్టకార్యక్రమాలలో పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ దంపతులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలోభాగంగా పరిసరప్రాంతాల భక్తులు దేవాలయాన్ని సందర్శించారు.

విద్యాప్రదాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

-స్త్రీశిశుసంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ విశాలశ్రావణ్‌రెడ్డి

స్త్రీశిశుసంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ విశాలశ్రావణ్‌రెడ్డి

షాద్‌నగర్, మార్చి 10, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా ప్రదాతగా నిలుస్తున్నారని విద్యారంగానికి పెద్దపీట వేస్తూ రూ.11 వేల కోట్లు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు కేటాయించడం గొప్ప విషయమని స్త్రీ శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్ పర్సన్ విశాల శ్రావణన రెడ్డి అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా గురుకుల పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు ప్రభుత్వం కేటాయించడం శుభ పరిణామమన్నారు. ఇందుకోసం ఎంతగానో కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

తాండూర్‌లో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు

-ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త

ఆకాశంలో సగమై..అవకాశాల్లో అగ్రభాగమై నిలుస్తున్న నేటి మహిళాలోకాన్ని కొనియాడకతప్పదని తాండూర్‌ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి వాఖ్యానించారు. మహిళాదినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం తాండూర్‌లో ఎస్వీఆర్‌లో నియోజకవర్గమహిళాప్రజాప్రతినిధులు, ఐసిడిఎస్, ఐకెపి, పోలీస్, ఫారెస్టు, ఆర్టీసీ, విద్య, వైద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్‌విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగస్తులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మహిళలు వంటింటికే పరిమితమనే అపోహలు ఉన్నాయని అన్నారు. కానీ నేటిమహిళలు, అవకాశాలను సద్వినియోగం చేసుకొని విశ్వ విజేతలుగా నిలస్తున్నారని కొనియాడారు. ఎక్కడైతే మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు.నింగి,నేల అనే తేడాలేకుండా అన్నిరంగాల్లో పురుషులకంటే ఎక్కువగారాణిస్తూ దేశప్రగతిలో తమవంతు పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. మహిళలకు అవకాశం కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారనే నమ్మకంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వంలో మహిళలకు పెద్దపీటవేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలనిర్వహణ బాధ్యత అప్పగించారని తెలిపారు. ఇందిరా మహిళాశక్తి ద్వారా స్వయంసహాయక సంఘాలకు తొలివిడతగా 150 బస్సులను అద్దెకు ఇచ్చే వినూత్న కార్యక్రమాన్ని ప్రపంచ మహిళాదినోత్సవం రోజున సిఎం రేవంత్ రెడ్డి శ్రీకారంచుట్టారని వెల్లడించారు. అన్నిరంగాల్లో మహిళలు రాణించాలని, రాష్ట్రప్రతిష్ఠను దశదిశలా వ్యాప్తిచేయాలనే ఉద్దేశ్యంతో ప్రజాప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చెప్పారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

నూతన్‌కల్ గ్రామంలోని మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, మార్చి 10, ప్రభాతవార్త:

మేడ్చల్‌మండలంలోని సోమారం, నూతన్‌కల్ గ్రామాల్లో సోమవారం మల్లన్న జాతరను ఆయాగ్రామాల యాదవసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతరసందర్భంగా స్వామివారి కళ్యాణం, అగ్నిగుండాలు, ఒగ్గుకథలతో పాటు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ ఉత్సవాల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్ని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఈసందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, నాయకులు, యాదవసంఘం సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల ప్రగతికి ప్రభుత్వం కృషి

-ముద్దెంగూడ మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య

సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య

షాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:

గ్రామాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ముద్దెంగూడ మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య అన్నారు. షాబాద్ మండలపరిధిలోని సంకేపల్లిగూడగ్రామంలో సిసిరోడ్డు పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, సంకేపల్లిగూడగ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.5లక్షల నిధులతో సిసిరోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చినహామీలను దశలవారీగా అమలు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు నరసింహారెడ్డి, చీమల నరసింహులు, సత్యం, గ్రామస్థులు శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, జగదీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త:

మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్ కమిటీ కార్యవర్గంను సోమవారం సభ్యులు ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఉప్పరిపల్లిలోని జిల్లా ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక సమావేశం జరిగింది. జిల్లా ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా కె.రవిచందర్, ప్రధాన కార్యదర్శిగా పి.రవీందర్, కోశాధికారిగ డి.కృష్ణగౌడ్, ఉపాధ్యక్షులుగా పి.బాల్‌రెడ్డి, రవికిరణ్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా పి.రామకృష్ణ, రేణుయాదవ్‌లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రామారావు, శ్రీరాములు, సలహాదారులుగా కె.వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. దీనిలో జిల్లా సభ్యులు టియుడబ్ల్యుజె రాష్ట్ర కోశాధికారి ఎం.వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.మల్కయ్య, జిల్లా ప్రెస్‌క్లబ్ మాజీ ప్రధానత కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీకి ఎన్నికైన అధ్యక్షున్ని, ప్రధాన కార్యదర్శిని, కోశాధికారిని పలువురు కమిటీ సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

వార్డులలో పర్యటించిన మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్

-సిఐఎస్ఎఫ్ క్యాంపస్‌లో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం

హకీంపేట్ సిఐఎస్ఎఫ్ క్యాంపస్‌లో మెగా ప్లాంటేషన్ మొక్కలు నాటిన స్పెషల్ ఆఫీసర్ సంధ్య, పాల్గొన్న కమిషనర్ ఆర్‌వి గోపాల్, తదితరుల దృశ్యం

శామీర్‌పేట, మార్చి 10, ప్రభాతవార్త:

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డులలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ బి.సంధ్య పర్యటించారు. హకీంపేట్‌లోని సిఐఎస్ఎఫ్ క్యాంపస్‌లో మెగా ప్లాంటేషన్ మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలను నాటారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ వార్డులలో స్పెషల్ ఆఫీసర్ బి.సంధ్య పర్యటించి ఇంటి పన్నుల, ఆస్తి పన్నుల వసూల్ విధానాన్ని పరిశీలించి ఇంటి, ఆస్తిపన్నులు సకాలంలో చెల్లించాలని సూచించారు. అదేవిధంగ ఎండాకాలం ప్రారంభమైనందున త్రాగు నీటి సమస్య ఏర్పడకుండ సరఫరాలో నిర్లక్ష్యం లేకుండ త్రాగునీరు సరఫరా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. హకీంపేట్ సిఐఎస్ఎఫ్ క్యాంపస్‌ను సందర్శించి వారు నిర్వహించిన మెగా ప్లాంటేషన్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించటంతో ఆమె పాల్గొని మొక్కలను నాటారు. ఆతరువాత తూంకుంటలోని బయోమైనింగ్ సైట్‌ను సందర్శించి పరిశీలించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటగోపాల్, డిప్యూటీ డిఇఇ జి.సునీత,ఆర్ఓ అర్షద్‌అహ్మద్, ఆర్ఐలు భాస్కర్, రేణుక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఎం నిర్ణయం చారిత్రాత్మకం

-మీడియా సమావేశంలో ప్రభుత్వానికి కాంగ్రెస్‌నేతల ధన్యవాదాలు

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్, మార్చి 10, ప్రభాతవార్త:

రాష్ట్రంలో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి రూ.11వేలకోట్లు కేటాయిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, ఇది ఎంతో గొప్ప విషయమని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పార్టీ సీనియర్ నాయకులు పి.రఘునాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్ అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని 55 పాఠశాలలకు నిధులు కేటాయిస్తూ శనివారం జారీ చేయించిన ఉత్తర్వుల వివరాలను విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు యంగ్ ఇండియా రీజనల్ పాఠశాల కూడా ఉండడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పేద, బడుగు, బలహీన మధ్య తరగతి పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడి విద్యను అందించేందుకు సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తుండడం ఒక చరిత్రగా నిలిచిపోతుందని అన్నారు. దేశంలోని ప్రైవేటు పాఠశాలలను తలదన్నేలా ఈ గురుకులాలు ఉంటాయన్నారు. సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే పాఠశాలలో తరగతిగదులతోపాటు అద్భుతమైన క్రీడాప్రాంగణం, గ్రంథాలయం, ల్యాబ్‌లు, డిజిటల్ తరగతుల నిర్వహణకు అవసరమైన వసతులు ఉంటాయని వారు చెప్పారు. అలాగే 120మంది ఉపాధ్యాయులకు కూడా గృహసముదాయాలతోపాటు విద్యార్థులకు సకలసౌకర్యాలు ఉంటాయని వివరించారు. 900మంది ఏకకాలంలో భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్ ఉంటుందన్నారు. ప్రపంచంతో పోటీపడేవిధంగా సిలబస్ రూపొందిస్తున్నారని వెల్లడించారు.సమావేశంలో కాంగ్రెస్‌నాయకులు మహ్మద్ ఇబ్రహీం, అగ్గనూరు బస్వం, నర్సింలు, వెంకట్ రెడ్డి, హైదర్ గోరి, తదితరులు పాల్గొన్నారు.

అనంతారంలో జరిగిన శ్రీమల్లన్న జాతర

-పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

శ్రీస్వామివారిని దర్శించుకున్న మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, పాల్గొన్న తదితరుల దృశ్యం

శామీర్‌పేట, మార్చి 10, ప్రభాతవార్త:

అనంతారం గ్రామంలో శ్రీమల్లిఖార్జునస్వామి (శ్రీమల్లన్న) సోమవారం జాతర ఘనంగ జరిగింది. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని అనంతారం గ్రామంలో శ్రీమల్లన్న జాతరమహోత్సవం అంగరంగవైభవంగ జరిగింది. శ్రీమల్లిఖార్జునస్వామి, భ్రమరాంబ, కేతమ్మల కల్యాణోత్సవం ఘనంగ జరిగింది. జాతర సందర్భంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమల్లన్న జాతరను పురస్కరించుకుని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పాల్గొని పూజలుచేసి దర్శించుకున్నారు.

ఈజాతర కార్య క్రమంలో యాదవసంఘం సభ్యులతోపాటు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, మండల మాజీ కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె గౌస్‌పాష, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, నాయకులు రాంరెడ్డి, పలువురు నాయకులు గ్రామ ప్రజలు, యాదవసంఘం కుటుంబాల సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ఘటకేసర్, మార్చి 10, ప్రభాతవార్త:

సిఎం సహాయనిధి పథకం ద్వారా వైద్యం చేయించుకున్న బాధితులకు ఆర్థికసాయం అందుతుందని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘటకేసర్ మున్సిపల్ ఘణాపూర్ ఫకీర్‌టెక్యాకు చెందిన మహిళ భానుప్రియకు సంబంధించి సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతులమీదుగా అందజేశారు. భానుప్రియ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సచేయించుకోగా బిల్లు అధికంకావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకుంది. ఈమేరకు సీఎం ఆర్ఎఫ్ ద్వారా రూ.25,500లు మంజూరు కావడంతో భానుప్రియ భర్త సంతోష్‌నాయక్‌కు ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్‌టీసెల్ అధ్యక్షులు-మాజీ వార్డుసభ్యులు వర్త్య పవన్ నాయక్‌తో కలిసి చెక్కును ఇచ్చారు.

సిసి కెమెరాలు ఏర్పాటుకు చేయూతనిచ్చిన కొండ పరమేష్‌గౌడ్

శంషాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:

శంషాబాద్ పురపాలకసంఘం పరిధిలోని తొండూపల్లి 11వార్డ్ హైదరాబాద్ బెంగళూరు నేషనల్ హైవే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై సిసి కెమెరాలు ఏర్పాటుచేయడానికి భారతీయ జనతా పార్టీ నాయకుడు కొండా పరమేష్ గౌడ్ ముందుకు వచ్చారు. శంషాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ నరేందర్ సూచన మేరకు కొండ పరమేశ్‌గౌడ్ 40వేల రూపాయలు సిసి కెమెరాల ఏర్పాటుకు విరాళం అందించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల అసాంఘికశక్తుల ఆటకట్టించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. రేనట్ల అశోక్‌గౌడ్. దామోదర్ గౌడ్ (చంటి) పాల్గొన్నారు.

గొప్ప సంఘసంస్కర్త సావిత్రీబాయిపూలే

-ఎంఈఓ మనోహర్

పూలే దంపతులకు నివాళులర్పిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

షాద్‌నగర్ రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:

ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు రచయిత్రి, విద్యా ఉద్యమకారిణి, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మార్పీ భవనంలో ఎంఈఓ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయసంఘాల నేతలు పూలేదంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫరూక్‌నగర్ మండల ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ, బడుగు బలహీనవర్గాల మహిళల అభ్యున్నతికోసం మహారాష్ట్రలో 52పాఠశాలలు స్థాపించి విద్యావ్యాప్తికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. నాటి సమాజంలోని స్త్రీ అసమానతలకు వ్యతిరేకంగా మహిళల హక్కులకోసం కృషిచేసిందని, పూణే పరిసర ప్రాంతంలో ప్లేగువ్యాధి సోకి ఎంతోమంది ప్రాణాలుకోల్పోతున్న సందర్భంలో సావిత్రీబాయి తనప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ప్లేగు వ్యాధి సోకిన ప్రజలకు సేవచేశారని ఆయన గుర్తుచేశారు. చివరకు సావిత్రికి అదే ప్లేగువ్యాధి సోకి 1897 మార్చి 10న మరణించడం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. నేటి సమాజం సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వి.నర్సిములు, ఫరూక్‌నగర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, బిజిలి సత్యం, ఉపాధ్యక్షులు లక్ష్మి దేవమ్మ, సురేందర్, కృష్ణయ్య, బాలయ్య, కృష్ణవేణి, సమత, షాబాద్ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, జెవివి నాయకులు సుధాకర్ రెడ్డి, డిటిఎఫ్ నాయకులు తిరుమలయ్య, రవీంద్రనాథ్, నర్సింలు, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

సంస్కారం గురించి నీతులు చెప్పటం హాస్యాస్పదం

-షాద్‌నగర్ ఏఎంసి వైస్‌చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్

షాద్‌నగర్, మార్చి 10, ప్రభాతవార్త:

గత పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలను కుక్కలతో పోల్చి మాట్లాడిన నాయకులు నేడు సంస్కారం గురించి కాంగ్రెస్‌కు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, గిరిజన ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు నాయక్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఇటీవల చేసిన కామెంట్స్‌పై స్పందించారు. ప్రతిపక్షాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలను నిలదీస్తే గతంలో ఎమ్మెల్యేగా వై.అంజయ్య యాదవ్ ఉన్న సమయంలో అప్పట్లో ప్రతిపక్ష నేతగా వీర్లపల్లి శంకర్‌ను వివాదాస్పదమైన వ్యాఖ్యలతో మాట్లాడలేదా అని వారు ప్రశ్నించారు. భాష గురించి, యాస గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నాయకుల తిట్ల దండకాన్ని మేము కూడా మాట్లాడవచ్చని, కానీ అసలైన సంస్కారం తమకు ఉంది కాబట్టే అలాంటి వ్యాఖ్యలు చేయలేదని అన్నారు. మీడియా సమావేశాల్లో వ్యక్తిగత విమర్శలు చేసింది ముందెవరో తెలుసుకోవాలన్నారు. వ్యక్తుల గురించి, ప్రాంతాల గురించి కావాలనే విమర్శించిన ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇప్పుడు సంస్కారం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇక కాంట్రాక్టర్ల బిల్లుల గురించి కూడా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పమన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు సరిగ్గా ఇవ్వకుండా ఇన్నో ఇబ్బందులకు గురిచేశారని, చాలా మంది కాంట్రాక్టు పనులు చేయడానికి జంకారని అన్నారు. ఫరూఖ్‌నగర్